# సమస్తం నూతనమైనవిగా చేయబడుట

డబ్ల్యు. జి. ఎస్  మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ 90047

సేన్ ఆంటోనియో, TX 78209.

ఇందు ఉదహరించబడిన లేఖన భాగాలు న్యూ అమెరికన్  స్టాండర్డ్ బైబిలు లో

నుండి తీసుకొనబడినవి. © 1960, 1962, 1963, 1968, 1971, 1972,

1973, 1975, 1977, 1995 by The Lockman Foundation

Copyright © 2015

కాపీ రైట్ © 2015

Jonathan Williams All rights reserved

జోనాతాన్ విలియమ్స్ హక్కులు భద్రపరచబడినవి

ISBN-10:1502593858 ISBN-13: 978-1502593856

ఐ యస్ బి యన్-10-15025931858 ఐ యస్ బి యన్-13: 978-1502593856

# ఎందుకు ?

ప్రపంచంలోఎందుకింతవిచారం, చింత, వ్యధ ?

దుర్వినియోగం, మానవ దోపిడీ అక్రమరవాణా, యుద్ధం, బానిసత్వం, మానవుడు సృష్టించిన కరువు, ప్రాంతాల దురాక్రమణ [భూ కబ్జాలు] తమ పదవులను మాత్రమే కాపాడుకొనే వారిని బట్టి ఆ పరిధిలో వుండే ప్రతిఒక్కరూ ప్రమాదంలో వుంటూ వున్నారు.



ఇట్టి వన్నీ నేటి ప్రపంచ సమస్యలై యున్నాయి.

అనారోగ్యం, వ్యసనం / బంధకాలు, విచ్చిన్నమైన కుటుంబ వ్యవస్థ, నిర్లిప్త ధోరణి హింస భూకంపాలు, సునామీలు, ప్రకృతివినాశనాలు, విచారం, కన్నీరు మొదలైనవి.

అంతిమ ఘోర విపత్తు – మరణం.

## ఈవిషయాలను ఆలోచించండి

- ప్రపంచంలో ఇంత చింత విచారం అనేవి ఎందుకు చోటు చేసుకున్నాయి.?
- నీకుటుంబంలో నీ సమాజంలో చోటు చేసుకొన్న సమస్యలేవై యున్నాయి?
- నీవరకు నీవేదైనాచింత, విచారం, వ్యధ, శ్రమనీజీవితంలో

  ఏదైనాఅనుభవించావా?

# గతంలోఎప్పుడూఈ విధంగా లేదు



బైబిలు మానవాళి కొరకైన దేవుని పరిశుద్ధ వాక్యం, ప్రారంభంలోఈ విధంగా లేదని మనకు వాక్యం తెలియజేస్తుంది.

ఆది యందు దేవుడు  భూమ్యాకాశాలను కలుగజేసాడు. సమస్తం మంచిదిగా అందంగా వుండినది.

తన సృష్టియంతటిలో దేవుడు  స్త్రీ పురుషులను అత్యున్నతమైన.

## ఆదికాండం  మొదటి, రెండు అధ్యాయాల్లోని సృష్టి కథనంలోఈ  విషయాలను చదివవచ్చు.

- ఈ  వృత్తాంతంలో దేవుని గూర్చి నీవేమి  నేర్చుకోగలవు ?
- దేవుడు మానవాళిని ఎందుకు  కలుగజేసాడు ?
- దేవుడు నిన్ను దేని కొరకు సృజించాడని నీవు  తలుస్తున్నావు ?

# గొప్పవిపత్తు

దేవుని పరిశుద్ధ వాక్యమైన బైబిలు తెలియజేస్తున్న దేమంటే, మొదటి స్త్రీ పురుషులు ఎప్పటికి దేవుని పిల్లలుగా ఉండడానికి దేవుణ్ణి, దేవునిగా ఆరాధించి, సేవించడానికి వారు ఎంచుకోలేదు. సత్వాధికారం తమద్దై యుండాలని ఆశించారు.

ఆయన లేకుండా ప్రపంచాన్ని ఏలాలని వారు ఆశించారు. ఇది అనూహ్యమైన తిరుగుబాటు. తాము స్వతంత్రులమని ఈ సృష్టికి ధినేతలుగాప్రకటించారు.



**గొప్ప విపత్తును గూర్చి చదవండి**

**ఆదికాండం 3 వ అధ్యాయంలోని విషయాలు చదివి ధ్యానించండి.**

- ఈకధనంలోని సర్పంఎవరు?
- మొదటి పురుషుడు మరియు స్త్రీయొక్క అవిధేయతను గూర్చి నీవేమి తలుస్తావు ?
- మొదటి పురుషుడుమరియుస్త్రీఅవిధేయులైనపుడు ఏమి?

# మరణం యొక్క నాలుగు దిక్కులు

మానవుడి పాపం చింతను విచారాన్ని మరణాన్ని లోకం లోనికి తీసుకు వచ్చింది. గొప్ప ఆపదయైన మరణం నాలుగు విధాలుగా లోకం లోనికి వచ్చింది.

## మరణం మనిషికి పైగా

మానవాళి సృష్టికర్తను నమ్ముకొనడానికి ఎల్లవేళలా ఇష్టపడక ఆయనపై తిరుగుబాటు చేసి వినలేని, చూడలేని, మాట్లాడలేని, కౄరమైన మోసకరమైనట్టి కొత్త విగ్రహాలను కర్ర, రాయి మొదలైనవాటితో నిర్మించుకొనడం ప్రారంభించారు.



## వెలుపలి మరణం

మనుష్యులు ఒకరి నొకరు దుర్వినియోగపరుచు కొని, త్రోసి వేసుకున్నారు. చెరపట్టి, చంపుకున్నారు. రాజ్యంపై రాజ్యం యుద్ధం చేసింది. న్యాయం తోసివేయబడింది అట్టడుగు స్థాయి ప్రజలు తమ దుస్థితికి దుఖించారు తమకు ఏదైనా నిరీక్షణ ఉన్నదా అని ఆశ్చర్యంతో విలపించారు.



## క్రింది భాగంలో మరణం

భూమి ఆట్టే కాలం సంతోషపు తోటగా, ఆనంద ఉద్యాన వనంగా ఉండ లేకపోయింది. వారి పాదాల కింద భూమి ముళ్ళతుప్పలు, గచ్చపొదలు, ఆహారం కానట్టి గురుగులు మొదలైన వాటితో శపించబడింది. కరువు కాటకాలు వరదలు, తెగుళ్లతో భూమి తన సమతుల్యతను కోల్పోయింది. భూకంపాలు, భూమి యావత్తు ప్రసవవేదన అనుభవించే స్త్రీ వలే గజగజ వణికి పోయింది.



## లోపలి మరణం

అవమానం, నేరారోపణ, వంటరితనం, దిక్కుతోచని స్థితి మరియు భయంతో నిండిన ప్రపంచాన్ని మార్చగలిగినది ఏదీ లేకపోయింది.

### ఈవిషయాలను గూర్చిఆలోచించు

- నీ దేశంలో, కుటుంబంలో, నీ జీవితంలో దేవుని తోడి సంబంధంలో నుండి తప్పిపోవడం ఏవిధంగా జరిగింది ?
- ఇతరుల తోడి ఏదేని సంబంధంలో గాయపడడం జరిగిందా ? అయితే ఏవిధంగా ?
- పరిస్థితులను కలినంగా మార్చి వేసిన నీవు నివసిస్తున్న దేశ సమస్యలెట్టివి ?
- నీవు ఎదుర్కొన్న అనుభవాలలో ఈక్రింది వాటిలోని వేవైనా ఉన్నాయా ?

| | |
|---|---|
| ☐ అవమానం | ☐ భయం |
| ☐ నేరారోపణ | ☐ నిరీక్షణలేని స్థితి |
| ☐ వంటరితనం | ☐ ఆందోళన |

# ప్రపంచాన్ని రక్షించి నూతన పరచుటలో సృష్టికర్త యొక్క సంకల్పం

లోకం  తన నుండి దూరంగా వెళ్ళిపోయినప్పటికీ దేవుడు లోకాన్ని  ఎంతగానో ప్రేమించాడు.



తాను సృజించిన మానవాళిని, సృష్టిని పునరుద్ధరించి సహజ సౌందర్యానికి తన సంకల్పం లోనికి తేవడానికి దేవుడు ఒక మనిషి కొరకు కనిపెడుతూ వచ్చాడు.  తన సహజ ప్రేమ మరియు సౌందర్యానికి మనలను చేర్చడానికి సంకల్పించాడు.

ఒకానొక దినాన దేవుడు ఒక వ్యక్తిని కనుగొన్నాడు. అతని పేరు అబ్రాహాము. అబ్రాహాము సత్యాన్వేషి, తన చుట్టునున్న పరిస్థితులన్నిటిని బట్టి అతడెంతో కలవరమొందాడు. ఒక రోజు దేవుడు అబ్రాహాముతో ‘‘అబ్రాహాము, నీ అన్వేషణ నేను గమనించాను అని చెప్పాడు. నీహృదయాన్నిగమనిస్తూ వున్నాను.



నేను నిజమైన సృష్టికర్తను. నేను నిన్ను ఆశీర్వదిస్తాను, నేను నీ నామమును గొప్ప చేయుదును అని వాగ్దానం చేసాడు.’’

నిన్ను గొప్ప జనముగా చేసి భూమి యొక్క కుటుంబాలన్నిటిని నీ మూలంగా.
ఆశీర్వదిస్తాను ఇది విప్లవాత్మకం, ఇది శక్తి భరితం, ఇది విభిన్నం.

ఏ ఇతర దేవుడనే వాడు కూడా ఈ విధంగా చెప్పలేదు. ఎందుకంటే ఈ లోకంలోని అబద్ధ దేవుళ్లంతా నిజమైన వారు కారు.

నిజమైన దేవుడను నేనే, సృష్టికర్తను నేనే, ప్రేమయై యున్న దేవుడు మానవాళిని తన వద్దకు చేర్చుకొనుటకు వారిని పునరుద్ధరించాలని వారికి వాగ్దానాలు మరియు తన యందలి నిరీక్షణ వారికి  అను గ్రహించాడు.

**ఆదికాండము 12:1-3 లో**

**అబ్రాహామును గూర్చిన మాటలు చదవండి.**

- దేవుడు అబ్రాహాముతో ఏమి చెప్పాడు. ?
- 3 వ వచనంలో అబ్రాహాముకు దేవుడిచ్చిన వాంగ్మూలంలో ప్రాముఖ్యమైన భాగం ఏది?
- దేవుడు ఈ వాగ్దానాలు ఎందుకిచ్చాడని నీవు తలుస్తుండొచ్చు.?

# లోక రక్షకుణ్ణి

# గూర్చిన వాగ్దానాలు

శత, సహస్రాబ్దాలుగా అబ్రాహాము కుటుంబం ఒక గొప్ప జాతిగా వర్ధిల్లింది. ఒక రోజున దేవుడు వారి నాయకులతో ‘‘నేను అబ్రాహాము కిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చి, ఈ లోకం యొక్క చింత విచారమంతటినీ తీసివేయగల ఒక విమోచకుణ్ణి ఈలోకానికి తీసుకువస్తాను అని చెప్పాడు.’’



తాను వాగ్దానం చేసిన రక్షణ ఏవిధమైనదో దేవుడు అబ్రాహాము కుటుంబీకులైన, ప్రవక్తల ద్వారా తెలియపరిచాడు:

*ఏలయనగా శిశువు పుట్టెను.*

*మనకు కుమారుడు అనుగ్రహింపబడెను.*

*ఆయన ఈవిధంగా పిలువబడతాడు.*

*ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త , బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి, సమాధానకర్త.*

అతని రాజ్యము అందలి శాంతి అంతము లేనిదై యుండును.

ఆయన నీతి న్యాయములతో భూమ్యంతముల వరకు నిత్యత్వమంతటా యేలును.

ప్రభువు ఆసక్తి మరియు ఆయన సమర్పణ వలన ఇది జరుగుతుంది!

# వాగ్దానము చేయబడిన

# వాని జన్మ

ఒక రోజున ఆ శిశువు జన్మించాడు. ఆయన ఇతర శిశువులవలె కాదు, ఆయన అద్భుతమైన శిశువు ఆయన దైవ కుమారుడనడానికి రుజువుగా ఆయన కన్యకకు జన్మించాడు. ఈ ప్రపంచాన్ని తన చింత విచారాల నుండి విడిపించి తమ పాపం నుండి మళ్లుకొన గోరె వారికి నిత్యజీవాన్నిస్తాడు. ఆయన జన్మించినపుడు దేవదూతలు ప్రత్యక్షమయ్యారు. ప్రజలు దూరం నుండి ఆయనను ఆరాధించుటకు వచ్చారు. ఆయన చెయ్యబోయే గొప్పకార్యాలు జ్ఞానులచే ప్రవచించబడ్డాయి. ఆయనే లోకరక్షకుడు ఆయన పేరు యేసు.



**యేసు జన్మను గూర్చి పఠించు**

**లూకా 2:1-20**

**ఈ విషయాలను గూర్చి ఆలోచించు.**

- యేసు ఎందువలన కన్యకకు జన్మించాడు, అని నీవు అనుకుంటున్నావు?
- దేవదూతలు ఈ బాలుణ్ణి గూర్చిఏం తెలియజేసారు?
- అసలు ఈ బాలుడు ఎవరు ? ఆయన ఎందుకు ఈలోకానికి వచ్చాడు?

# వాగ్దాన పురుషుడి

# జీవితం

యేసుకు 30 సంవత్సరాల వయస్సు వచ్చినపుడు లోకాన్ని పునరుద్ధరించడానికి తన సేవ  ప్రారంభించడానికదే తగిన సమయమని ఆయన తెలుసుకున్నాడు.



దేవుని రాజ్యము సమీపించిందని ప్రజలలో ప్రకటిస్తూ సంచరించాడు.
ప్రపంచ రాజ్యాలలో చీకటి మరియు శ్రమ అలుముకొని యుండడం లోకం సింది.
మానవాళికి రక్షణ పునరుద్ధరణ తీసుకొని రావడానికదే తగిన సమయం.

ఆయన శక్తితో మాట్లాడాడు, అధికారంతో మాట్లాడాడు, కనికరంతో మాటాడాడు.
ఆయన రోగులను స్వస్థపరిచాడు. గుడ్డివారికి చూపునిచ్చాడు. కుంటివారికి నడిచే శక్తి నిచ్చాడు. చనిపోయిన పిల్లలను తిరిగి బ్రతికించి రోదిస్తున్న తమ తల్లిదండ్రులను ఓదార్చాడు.

దురాత్మలచే బాధింపబడిన  అనేకులు విడిపించ బడ్డారు. ఆయన ప్రజలకు నూతన జీవిత నిరీక్షణను అనుగ్రహించారు.

దేవుడు అంధకార చీకట్లను పారదోలినందున గొప్ప వెలుగు ఆ దేశమంతటా తేజరిల్లింది.   దేవుడు అబ్రాహాముకు చేసిన  వాగ్దానముల విషయములో నమ్మదగినవాడై యున్నాడు.

## యేసు జీవిత వృత్తాంతములు చదివి ఆలోచించండి.

- రోగముపై యేసు యొక్క శక్తిని గూర్చి చదువుము.

  లూకా5:12-16 లోని ఈ వృత్తాంతం నీకేమి బోధిస్తుంది.? నీకు తెలిసిన ఎవరైనా ఈ వృత్తాంతాన్ని వినవలసియున్నారా ?

- అపవిత్రాత్మలపై యేసు యొక్క అధికారాన్ని గూర్చి చదువుము.

  లూకా 4:31-37 లోని ఈ సంగతిని గూర్చి తెలుసుకొనవలసిన ఎవరినైనా

  నీవు ఎరిగియున్నావా ?

- మరణంపై యేసు యొక్క అధికారాన్ని లూకా 7:11-17 లో చదువుము.

  ఈ వృత్తాంతాన్ని తెలుసుకొనవలసిన ఎవరినైనా నీవు ఎరిగియున్నావా?

- క్షమించుటకు యేసుకు గల అధికారాన్ని లూకా 5:17-26 లొచదువుము.

  ఈ వృత్తాంతం నీకేమి నేర్పించింది ?

  ఈ సత్యాన్ని వినవలసిన ఎవరినైనా నీవు ఎరిగియున్నావా ?

# యేసు మరణం

యేసును బట్టి అందరూ  సంతోషించలేదు. యావత్ అధికారం అవినీతి పరుల చేతుల్లోనే  వుండడం, గొప్పవిపత్తుగా వుంది.



యేసును వారు ఎల్లవేళలా తమ నాయకత్వానికి ఒక ఆటంకంగా ఎంచుకున్నారు.
క్రూ రులైన మనుష్యులు ఆయన్ను బంధించి కొయ్యకు కట్టి ఆయనను న్యాయస్థానానికి అప్పగించి ఆయనపై నేరస్థాపన చేశారు. ఆయనకు అన్యాయంగా శిక్ష విధించి  సిలువపై వేలాడదీసారు.

**లూకా 22:54-23:56 వచనాల్లో**

**యేసు మరణాన్ని గూర్చి చదువుము.**

- ఎందుకు  అధికారులు యేసుకు వ్యతిరేకులయ్యారు?
- తండ్రీ  వీరేమి  చేస్తున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు'' అని ప్రభువు చేసిన ప్రార్ధనను గూర్చి నీవేమి తలుస్తున్నావు? తనను అన్యాయ తీర్పుకు గురి చేసిన వారిని ప్రభువు క్షమించడంపై నీవెలా అనుభూతి చెందుతావు.?
- యేసుతో  పాటుగా సిలువపై మరణించిన వ్యక్తి తన్ను కరుణించుమని ఆయనను వేడుకున్నపుడు  ఆయనతో పాటు  ఆ రోజే అతడు పరదైసులో  వుండగలడని  అతడికి చెప్పడం లో నీవు నేర్చుకోగలిగిన  పాఠం ఏమై యుంది ?

# యేసు పునరుత్థానం

*మూడు రోజుల తరువాత ఒక సంఘటన సంభవించేంటంత వరకూ*, గొప్ప వెలుగు లోకంపై ప్రజ్వరిల్లే వరకూ అంధకారం వెలుగును లొంగదీసుకున్నట్టు అంధకారమే గెలిచినట్టు కనిపించింది.

స్త్రీలు యేసు దేహానికి సుగంధ ద్రవ్యాలు పూయడానికి సమాధి వద్దకు వెళ్లారు. వారు వెళ్లేసరికి సమాధి ఖాళీగా వుంది. వారికి దేవదూతలు ప్రత్యక్షమై.



*యేసు మృతులలో నుండి లేచాడని ప్రకటించారు!*

యేసు తిరిగి లేచాడు. ఆయన సజీవుడై ఎన్నటికీ నశించని మృతి చెందని మహిమ దేహంతో లేచాడు.

సిలువపై ఆయన మరణం ఆయనకు ఓటమి కాదు. లోక పాపం నిమిత్తం సిలువపై ఆయన మూల్యం చెల్లించాడు గనుక సిలువ మరణం ఆయన విజయం.

అబ్రహాముకు వాగ్దానం చేసిన విధంగా సమస్తం నూతన పరచబడేటట్లు తన పునరుత్థానం ద్వారా నూతన సృష్టికి ప్రారంభోత్సవం చేసాడు.

**లూకా 24:1–43 వచనాలలో యేసు పునరుత్థానం గూర్చి చదివి ఆలోచించండి**

- ఆయన మృతులలో నుండి లేచినపుడు యేసు మొదటగా ఎవరికి కనిపించాడు?
- యేసు ఎమ్మాయు గ్రామానికి ప్రయాణిస్తూ ఇద్దరు వ్యక్తులతో మాట్లాడినపుడు వారికి ఏమి బోధిస్తూ  వచ్చాడు?
- యేసు తన శిష్యులకు ప్రత్యక్షమైనపుడు ఆయన ఎందుకు వారితో భోజనం చేసాడని నీవు తలుస్తున్నావు?
- పునరుత్థానుడైన యేసు "వారితో మీకు సమాధానం కలుగును గాక!" అని ప్రకటించాడు. నీ  జీవితంలో నీకు సమాధానాన్ని అనుగ్రహించాలని ఆయన కోరుతున్నాడని  నీవు నమ్ముతున్నావా?
- తిరిగి లేచిన యేసును గూర్చి ఆయనిచ్చే సమాధానాన్ని గూర్చి వినవలసిన ఎవరైనా నీకు తెలుసా ?

# నీ కొరకు నీ కుటుంబం కొరకు నీ దేశం కొరకు యేసు మరణం మరియు పునరుత్థానం యొక్క అర్థమేమై యుంది ?

## ***యేసు మరణం***

యేసు మరణం ఒక ప్రమాద సంఘటన లేక ఒక విషాద సంఘటన కాదని బైబిలు బోధిస్తూ వుంది. మనం క్షమించబడునట్లుగా ఆయన మరణం దేవుని సంకల్పానుసారమైన త్యాగపూరిత బలియాగం అని బైబిలు తెలియజేస్తూ వుంది.

దేవుని వాక్యం నుండి ఈ రెండు వాంగ్మూలాలు.

*''అందరూ పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోయారు.''*

*- రోమా 3:23*

*''పాపం వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి నిత్య జీవము.''* *- రోమా 6:23*

మనందరం పాపం చేసి దేవుని నుండి తప్పిపోయామని దేవుని పరిశుద్ధ వాక్యం సెలవిస్తుంది. పాపం మనలను దేవుని నుండి వేరుపరిచి మన కొరకు మరణాన్ని తీసుకొచ్చింది. అయితే ఆయన ద్వారా మనం పాపక్షమాపణను జీవాన్ని పొందునట్లు యేసు మన పాపానికి మూల్యాన్ని చెల్లించాడని కూడా బైబిలు తెలియజేస్తుంది.

యేసు మన స్థానంలో మరణించాడని వివరిస్తూ వున్నట్టి ఈ వాంగ్మూలాన్ని చదవండి.

*"మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు ఆత్మ విషయములో బ్రతికింపబడి పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను."* *- 1 పేతురు3:18*



యేసు నీ పాపాన్ని తనపై వేస్కొని నీ కొరకు మూల్యాన్ని చెల్లించాడు. నీ కుటుంబం పాపాన్ని నీ దేశం యొక్క మరియు ఈ ప్రపంచమంతటి యొక్క పాపాన్నితనపై వేస్కొని వారి కొరకు మూల్యాన్ని చెల్లించాడు. మరణం పొందాడు!

ఇక్కడొక ప్రశ్న యేసు నీ పాపం, నీ కుటుంబం పాపం, నీ దేశం పాపం ఈ ప్రపంచం యొక్క పాపం తనపై వేస్కొని మరణించాడన్నవిషయాన్ని బట్టి నీవెలా అనుభూతి చెందుతున్నావు ?

## *యేసు పునరుత్థానం*

యేసు మరణించి తిరిగి మూడు దినాల తరవాత లేచినపుడు, దేవుని వద్దకు మనలను చేర్చడానికి ఆయన సిలువ మరణం చాలినదై యుండినది. మన పాపం కొరకు మూల్యం చెల్లించబడింది. మనం క్షమించబడి దేవుని తోడి సంబంధంలో పునరుద్ధరించబడ్డాము!

యేసు మరణించి తిరిగి మూడు దినాల తరవాత లేచినపుడు, ఆయన ఏమై యున్నాడో అట్టి తనను గూర్చిన సత్యాన్ని తెలియజేస్తున్నాడనేది కనబరచబడింది – నిజ దేవుడు ఈ లోక రక్షకుడుగా వాగ్దానం చేయబడిన యేసు నీ ప్రభువై రక్షకుడై యుండగోరుతూ వున్నాడు!

దేవుని పరిశుద్ధ గ్రంథం ఇట్టి వాగ్దానాన్ని మనకిచ్చింది.

*"ఏలయనగా ఏసుక్రీస్తు ప్రభువని దేవుడాయనను మృతులలో నుండి లేపెనని నీ హృదయమందు విశ్వసించిన ఎడల నీవు రక్షింపబడుదువు. ప్రభువు నామమున ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును."* *– రోమా 10:9,13*

యేసును నీ రక్షకునిగా ప్రభువుగా కలిగి వుండగోరుతున్నావా ?

యేసు సజీవుడు. ఆయన నిన్ను ప్రేమించుచున్నాడు.



ఆయన నీ పాపాల కొరకు మరణించాడు. ఆయన సజీవుడై నిన్ను దీవించుటకు జీవిస్తూ వున్నాడు. ఈ మాటల ప్రకారం నీవు ఆయనను ప్రార్ధించాలని కోరుతూ వున్నాడు.

"ప్రియ ప్రభువా! ఈ లోకానికి వచ్చినందుకు మీకు వందనాలు. ప్రజల కొరకైన నీ ప్రేమను బట్టి స్తోత్రం. రోగులను స్వస్థపరిచావు. దురాత్మల నుండి మనుష్యులను విడుదల చేసావు. మృతులను బ్రతికించావు. పాపుల ఎడల కనికరం చూపించావు. వీటన్నిటికీ మించినది నీవు నా పాపాల కొరకు చనిపోయావని నమ్ముతున్నాను. ప్రభువా నా పాప దోషాలన్నిటి నిమిత్తం నన్ను దయతో క్షమించు. నీవు నా జీవితం లోనికి నా ప్రభువుగా నా రక్షకునిగా రమ్మని వేడుకుంటున్నాను. నేను నిన్ను వెంబడించి నీకు సాక్షినై యుండగోరుతున్నాను ఆమెన్!"

# యేసు లేచిన పిమ్మట

లేచిన పిమ్మట యేసు తన శిష్యులకు కనబడి రోమా సిలువ కొయ్యపై కొట్టబడిన కాలు చేతులలోని గాయముల గురుతులు వారికి చూపాడు.



తనకు జరిగిన యావత్తు అన్యాయం దేవుని శక్తిచేత లోక రక్షణకు కారణమైందని ప్రభువు తన శిష్యులకు తెలియజేసారు.

ఆయన సిలువలో మరణించినపుడు లోక పాపం కొరకు వెల చెల్లించబడింది.


తన తిరుగుబాటును బట్టి మానవాళి నేరారోపణకు తీర్పుకు గురైనపుడు యేసు యావత్ మానవాళి పాపాన్ని సిలువలో భరించాడు. మానవాళి తన సమస్త పాపశిక్ష నుండి విడుదల పొంది క్షమించబడి తన సృష్టికర్త వైపు మళ్ళించబడింది.

అంతిమంగా యేసు బలియయ్యాడు ఇక పై ఏ విధమైన జంతు బలుల అవసరత లేకపోయింది, మరణం యొక్క అవతలి వైపు ఏం జరగగలదో అనే భయం లేదు. యేసు సమాధిని జయించడం ద్వారా మరణం తప్పక ఓడి పోవలసి వచ్చింది.

రోగులను స్వస్థపరచి పాపులను క్షమించిన ప్రభువు, ప్రతి శత్రువును సమాధితో పాటుగా జయించి లోకానికి ప్రభువూ నిజ రక్షకుడూ అయ్యాడు.

వారిని తన పని కొరకు లోకంలోనికి పంపుతున్నానని ప్రభువు తన శిష్యులకు సెలవిచ్చాడు. లోకానికి తనను గూర్చి ప్రకటించి వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలలో దేశ దేశాలలో నూతన జీవాన్ని తీసుకొని రావాలని వారికి చెప్పారు.

ఆయన ద్వారా వారి పాపాలు క్షమించబడగలవని లోకానికి చెప్పడమే వారి పని మరియు మహోద్యమం. గొప్ప విపత్తులో నశించిన లోకం తిరిగి ఆయనలో కనుగొనబడి జీవం పొందాలని ఆయన తన శిష్యులకు సెలవిచ్చారు. ప్రజలు దేవుణ్ణి కనుగొన్న విధంగా దేవునికి ప్రజలకూ మధ్యనున్న అంధకారం తొలగించబడింది.



మనుష్యులు ఒకరి నొకరు ప్రేమతో సేవించుకొనే విధంగా మనిషికి మనిషికి మధ్యగల అంధకారం తొలగించి వేయబడగలదని ప్రభువు తన శిష్యులకు తెలియజేసారు.

యేసు ఆత్మ వారిని శుద్ధిచేసి స్వస్థపరచి నూతన పరచిన విధంగా మనిషి యందలి అంధకారం తొలగించబడింది.

యేసు తిరిగి వచ్చి శాంతి, సమాధానం సౌందర్యం తో కూడిన నూతన ప్రపంచాన్ని సృష్టించిన రోజున లోకంలోని శాపం అంతా తొలగించి వేయబడుతుంది.

# యేసు నీ కొరకు

# ఏమికోరుతూ వున్నాడు

యేసు ఆత్మ నిన్ను శుద్ధిచేసి స్వస్థపరచి నూతన పరచిన విధంగా నీవు ప్రభువులో పరిణితి నొంది బలపడి, ఆత్మీయ అభివృద్ధి నొంది ఆయనను వెంబడించాలని దేవుడు ఆశిస్తున్నాడు. నీవు ఆయనను నీ జీవితంలోనికి రమ్మని కోరినట్టయితే ఆయన వస్తాడు. ఆయన నిన్ను తన ఆత్మతో సంపూర్ణంగా నింపి నీ జీవిత ప్రతి మార్గాన్ని మార్చాలని కోరుతున్నాడు. నీవు దేవుని తోడి సంబంధం లో అభివృద్ధి చెందగోరినట్టయితే నీవు చేయవలసినదిదే.

**1.ఒక యేసు శిష్యునిచే బాప్తిస్మం పొందు.**

నీటి బాప్తిస్మం అనేది నీవు మరణం నుండి దాటించబడ్డావు అనడానికి సూచనయై యుంది. మరణం నుండి జీవంలోనికి దాటించబడుట అనుటకు విశ్వాసపు మెట్టుగా నున్న



బాప్తిస్మ ప్రక్రియ యేసు నీ కోసం సిలువలో మరణించాడనే సత్యాన్ని నీవు కనబరుచుటయై యుంది. మరియు నీకు జీవాన్నివ్వడానికి ఆయన మరణం నుండి పునరుత్థానం చెందాడని యేసు తెలియజేసారు. ‘‘మీరువెళ్లి తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మమివ్వండని మత్తయి 28:18-20 లో ప్రభువు తెలియజేసారు.’’

**2.నిన్ను తన ఆత్మతో సంపూర్ణంగా నింపుమని.**

నూతన వ్యక్తిగా చేయుమని నిన్ను మార్చి ఇతరులకు సాక్షిగా చేయుమని ఒక యేసు

శిష్యుని వలే మార్చుమని దేవుని నడుగు.

పరిశుద్ధాత్మతో నింపబడి యుండండి. ఒకరి ఎడల ఒకరు కరుణ దయగలిగి మాట్లాడండని. దేవుని ఎడల కృతజ్ఞత ఇతరుల ఎడల దీనత్వం కలిగివుండడని పౌలు తెలియజేసాడు.

**3. ప్రతిదినం దేవుని వాక్యం నుండి నేర్చుకోవాలి.**

- లూకా, యోహాను సువార్తల నుండి యేసు జీవితాన్ని గూర్చి నేర్చుకొనుట
- అపొస్తలుల కార్యాల నుండి యేసు యొక్క మొదటి దశ శిష్యులను గూర్చి నేర్చుకొనుట
- ఆ నాటి విశ్వాసులు ఎదుర్కొన్న శోధనలు వ్యతిరేకతలు, శ్రమలన్నిటిని వారు ఏ విధంగా జయించాలో అనే విషయం పై యేసు శిష్యులైన నాయకులు వ్రాసిన పత్రికల నుండి నేర్చుకొనుట.
- ప్రకటన గ్రంధంలో యేసు ఏ విధంగా ప్రభువై యున్నాడో ప్రతి సమస్యను ఏ విధంగా జయించి సమస్తాన్ని పునరుద్ధరిస్తాడో నేర్చుకోగలరు.



**4. ప్రతి విషయాన్ని గూర్చి ప్రతిదినం దేవునికి ప్రార్ధించాలి.**

దేవుడు నిన్ను తన బిడ్డగా ప్రేమిస్తున్నాడు.

ప్రతి చింతను, ప్రతి అవసరతను, ప్రతి కోరికను ఆయన వద్దకు తేవాలని ప్రభువు నిన్ను కోరుతున్నాడు.

*‘‘దేనిని గూర్చియు చింత పడకండి గానీ ప్రతి విషయాన్ని గూర్చి ప్రార్ధన విజ్ఞాపనల చేత కృతజ్ఞతా పూర్వకంగా మీ విన్నపాలు దేవునికి తెలియ జేయండి. అప్పుడు సమస్త జ్ఞానానికి మించిన దేవుని సమాధానము ఏసుక్రీస్తు వలన మీ హృదయములకును తలంపులకును కావలి యుండును.*
*-ఫిలిప్పీ 4:6-7*

**5.ఇతర యేసు శిష్యులను క్రమంగా కలుసుకొనాలి.** మన కోసం ప్రార్ధించడానికి, మనలను సంరక్షించడానికి, మనకు సహాయం చేసి నడిపించడానికి, మనలను ప్రేమించడానికి అదే రీతిగా మనం ఇతరులకు సహాయం చేయడానికి మనకు ఇతర విశ్వాసుల సహాయం ఎంతైనా అవసరమై యుంది.

*‘‘ఒకరికొకరు మేలు చేసి ఒకరికొకరు ప్రోత్సాహకరంగా ఉండగల దారులు వెదకి అనుసరించాలి. యేసు రాకడ సమీపించుట చూచుకొలది ఇతర విశ్వాసులతో క్రమమైన సహవాసం తప్పక కలిగివుండాలి.*
*-హెబ్రీ 10:24-25*

**6.ఇతరుల కొరకు ప్రార్ధిస్తూ యేసు తోడి మన సహవాసం ఎట్టిదో వారికి తెలియజేయాలని.**


యేసు చెప్పెను,

*‘‘క్రీస్తు లోక పాపం కొరకు శ్రమ పడి మూడవ దినమున మృతులలోనుండి లేచునని పరిశుద్ధ గ్రంధంలో ప్రవక్తలచే వ్రాయబడింది. సమస్త ప్రజలు దేవుని క్షమాపణను నూతన జీవాన్ని నా యందు కనుగొనే విధంగా మీరు నా సాక్ష్యులై సమస్తం నూతన పరచ బడుననే సందేశాన్ని లోకమంతటికీ అందించాలని ప్రభువు తెలియజేసారు!’’*

*-లూకా 24:46–48*

# యేసు, లోకమునకు నిజమైన ప్రభువు, నీయొక్క నిజమైన ప్రభువు

యేసు సజీవుడై లేచిన తరువాత తన శిష్యులను ఒక చోట చేర్చి సమస్త ప్రజలకు ప్రకటించమని వారికి తన సందేశాన్నిచ్చాడు. ప్రజలంతా నూతన పరచబడి తమ సృష్టికర్త వద్దకు చేర్చబడునట్లుగా వారిని పునరుద్ధరించుటకు తాను ఈ లోకానికి వచ్చానని అందరికి తెలియజేసే పనిని వారికప్పగించాడు.



ఆయన పరలోకమునకు వెళ్లి భూమ్యాకాశాలకు ప్రభువూ తండ్రియైన దేవుని కుడి పార్శ్వాన హెచ్చించబడ్డాడు. ఇప్పుడు లోకమునకు నిజమైన ప్రభువై తనను గూర్చిన సంతోష వార్తను లోకానికి అందించునట్లుగా తన శిష్యులను బలపరుస్తూ వున్నాడు. ఆయన మానవాళి రక్షకుడై, గొప్ప విపత్తులో నశించిన అందరినీ అన్నిటినీ పునరుద్ధరిస్తాడు.

అవును! పూర్వకాలమున యావత్ లోకం అంధకారంలో పడి వున్నపుడు, దేవుడు అబ్రహాము కిచ్చిన వాగ్దానమును నెరవేర్చుటలో ఎంతో నమ్మదగిన వాడైయున్నాడు.



అబ్రహాము వారసుడూ నజరేయుడైన యేసుద్వారా సర్వలోకానికి అతనిని ఆశీర్వాద కారకుడిని చేస్తానని తన సంతానమును లెక్కింప శక్యము కాని జనసమూహాలుగా చేస్తానని వాగ్దానం చేసాడు. నిరీక్షణ, ఆనందం మరియు జీవమై యున్న ఈ సందేశాన్ని వారు తిరిగి ఇతరులందరికీ అందించగలరు.




2000 ఏండ్లుగా దేవుని రక్షణ సర్వ ప్రపం

చమంతట ప్రతిధ్వనిస్తూ ఇప్పుడు నీకూ

నాకూ అందించబడింది.

నీ భయాలన్నీ తొలగించబడగలవు.



నీ అవమానం తుడిచివేయబడుతుంది.

నీ పాపాలు క్షమించబడగలవు.

ఏ ఆశాభావం లేని నీ జీవిత స్థితి

మార్చబడుతుంది. భూమికి ఆకాశానికి ప్రభువూ,

రక్షకుడైన యేసు నామములో నీ పోరాటాలన్నీ

పరిష్కరించబడగలవు. పరిపూర్ణుడూ -

నజరేయుడూ మన పాపాలకు బలియయ్యాడు.

మరణాన్ని జయించాడు. అందరికి ప్రభువు.



ఆయనను ఈ రోజే నీ ప్రభువుగా హత్తుకో!

ఆయనకు ప్రార్ధించి ఆయనను నీ ప్రభువని

ఒప్పుకొని ఈ సంతోషాన్ని అందరితో పంచుకో.

**సమస్తం నూతన పరచబడుట అనే ఈ సంతోష సందేశం డబ్ల్యు.**

**ఎస్. జి. ఎస్. పరిచర్యలు**

**పోస్ట్ బాక్స్** 90047

**సాంట్ అంటానియో, TX 78209**

**యూ.స్.ఆ.**

1.800.248.4687

info@WGSministries.org

**ఇన్ఫో@డబ్ల్యుజి ఎస్.ఓ ఆర్ జి**

www.WGSministries.org

**డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. డబ్ల్యుజి ఎస్ పరిచర్యలు.ఓ ఆర్ జి**

Watch The Renewal of All Things at

www.WGSministries.org/renewal-video/

**సమస్తం నూతన పరచబడుట డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. డబ్ల్యుజి ఎస్ పరిచర్యలు. ఓ ఆర్ జి/నూతనమైన – వీడియో.**